

"*Kiss is the key of life*" అంటారు. "నిజంగా ఎంత అందమైన అర్థం అది". అలసిన శరీరాలకు ఒక్క ముద్దుతో ఎంతో శక్తి వస్తుంది, అలా అనిపిస్తుంది. ఆ ముద్దులో ఏ మాధుర్యం వుందో కానీ... నా ఫ్రెండ్స్ అనే వారు— "ముద్దు ఎంత తీయగా వుంటుందో అనుభవించాలే కానీ వర్ణించలేం" అని. కానీ నాకు ఆ ముద్దులో తీయదనం కనపడలేదు. అంతకంటే అద్భుతమైనదేదో అందులో లభించింది. ఆ ముద్దుల్లో తొలి ముద్దు గురించి చెప్పాలి. ముద్దులన్నీ ఒకే విధంగా వున్నా— "స్త్రీ పురుషుల కలయిక ప్రతిసారీ ఒకే విధమయినా, తొలి కలయికకు ఓ గుర్తింపు వున్నట్లే— ముద్దుల్లో తొలిముద్దుకు అంతే ప్రత్యేకత వుంది" అంటాను నేను.

నా తొలి ముద్దుని అంతే ప్రత్యేకతతో, చెప్పాలంటే అంత కంటే ఎక్కువే అనుభవిం

నాను నేను. తలుచుకుంటే ఇప్పటికీ నాకు ఒళ్ళు పులకరించి పోతుంది.

ఆ రోజు కాలింగ్ బెల్ మ్రోగితే వెళ్ళి తలుపు తీశాను. వచ్చింది 'రాజు'. 'హాయ్' అన్నాను. చిన్నగా నవ్వి, లోపలికి రమ్మన్నట్లు జరిగా. అతను వచ్చి పక్కగా నిలబడ్డాడు. నే వాకిలి వేశాను. "అమ్మా, నాన్నా పిక్చర్‌కు వెళ్ళారు" అన్నాను లోపలికి నడుస్తూ.

"తెలుసు. దార్లో అక్క కనిపించింది" అన్నాడు నన్ను అనుసరిస్తూ వస్తూ. (అర్థమయిందనుకుంటా. అతను మా అమ్మ తమ్ముడు).

'కూచో' అంటే మంచంపై కూచున్నాడు వెళ్ళి, ఎదురుగా కుర్చీపై కూచున్నాను నేను. కొద్ది క్షణాలు గడిచాయి— ఎవరూ మాట్లాడుకోకుండా. 'ఎలా చదువుతున్నావు' అన్నాను. 'ఊఁ, అన్నాడు. ఆలోచనలకు బ్రేక్ పడ్డవాడిలా, బాగానే చదువుతున్నా అన్నాడు.

## ఈ వారం శృంగార కథ

నటరాజన్ (అతనే), నేనూ చదివేది ఒకే కాలేజీలో. నా సీనియర్ అతను. మా ఇంటికి దగ్గరే వాళ్ళు వుండేది. అమ్మకి సొంత తమ్ముడు. గోళ్ళలో ఏముందోగాని వాటితో ఆడుకుంటున్నాడు.

లోపలికి వెళ్ళి ఫ్లాస్క్‌లో కాఫీ గ్లాస్‌లో పోసుకుని వచ్చి 'కాఫీ తీసుకో' అన్నాను. గోడకు తగిలించిన నా ఫిగర్‌ని చూస్తున్న అతను, అది తీసుకుని పక్కన పెట్టాడు. 'చల్లగవుతుంది తాగు' అన్న నాతో— 'నే చల్లనిదే తాగేది' అన్నాడు. గోడకున్న నా ఫిగర్ అతను వేసి ఇచ్చిందే.

టీవీ ఆన్ చేసి వెళ్ళి, అతనికి పక్కగా మంచంపై పడుకున్నాను. ఏవేవో ప్రోగ్రామ్స్ వస్తున్నాయి. చూస్తున్నాం. "నీ ఫోటో ఒకటివ్వు" అన్నాడు నా వైపు తలతిప్పి. "తర్వాత ఇస్తాలే కదిలించి" అన్నాను. "నా దగ్గర నీ ఫోటో ఒకటే వుంది. అయినా ఇవ్వు" అన్నాడు. "నీ నెగెటివ్, ఫోటో ఒకేసారి తీస్కున్నా" అన్నాడు—'ఎప్పుడు తీసుకున్నావ్?' అన్న నా ప్రశ్నకు. ఎలా తీసుకున్నాడో గానీ నా నెగెటివ్, ఫోటో రెండూ తీసుకున్నాడు.

మాట్లాడుతుంటే, మిగతా అప్పుడు కూడా నా కళ్ళలోకి ఎక్కువగా చూడడు ఎందుకో? వెంటనే తలతిప్పుకుంటాడు. ఇపుడూ అంతే. నా కాలికి కాస్త దగ్గరగా వున్న అతను నా వైపు చూసినా వెంటనే టీవీ వైపు తల తిప్పుకుంటాడు. పడుకుని వున్నందుకు నా చీర తొలగి, చెదిరి.. చెప్పాలంటే ఎన్నో అందాలు కన్పిస్తాయి అతనికి. కానీ చూడడు. చూసినా నా కళ్ళలోకే చూస్తాడు.

ఆ కళ్ళలో కట్టిపడేసే శక్తి ఏదో వుంది. అందుకే మాట్లాడితేనన్నా నా వైపు చూస్తాడు — అని ఎక్కువగా మాట్లాడుతుంటాను. మా మధ్య, పెద్దల అడ్డుగోడలు లేవు, ఇద్దరం క్లోజ్‌గా వుంటాము. కానీ ఇంత వరకూ 'ఐ లవ్ యూ' అని అతనూ అన్లేదు. నేనూ అన్లేదు.

"వేలుని నలుపుతున్నాడు" ఏ ఆలోచనలో వున్నాడో.

"నిన్నొకటి అడుగుతా ఇస్తావా" తలవంచి నేలవైపు చూస్తూ అడిగాడు. ఏమయి వుంటుంది? 'ఫోటో' అడిగాడు. ఇంకా ఏది 'ఆటోగ్రాఫ్' కావాలేమో. "ఏం కావాలి?" అడిగాన్నేను.

"ఎలా అడగాలో తెలీడం లేదు. నువ్విస్తావో లేదో, కోప్పడతావేమో! అందుకే ఇంట్లో ఎవరూ లేనపుడు వచ్చాను. అయినా ఇపుడేం అనుకున్నా, కానీ కాలేజీలో ఫ్రెండ్స్ హేళన చేస్తున్నారు. అసలు ఇంత వరకూ..." అంటూ నా వైపు చూశాడు. ఏమీ అర్థం కాకుండా చూస్తున్న నన్ను చూసి— ఏమనుకున్నాడో ఏమో, "మా ఫ్రెండ్స్ వాళ్ళ లవర్స్‌తో 'కిస్' కూడా చేశారట. నువ్వేంటిరా ఇంత వరకూ ఒక్క సారయినా ముద్దు పెట్టుకోలేదా! మీ అక్క కూతురు ఏకంగా కిస్సే చేయొచ్చు. ఎలాగూ సౌజన్యకు (నేనే) నీ ఇష్టం కదా!" అన్నారు. "అందుకే నీవు ఒక్కసారి ముద్దుపెట్టుకోనిస్తావా?" అడిగాడు.

నాకు ఏమి అనాలో అర్థం కాలేదు. అది నన్ను అడిగే తీసుకోవాలా? ఆ అధికారం తనకి లేదా?— "నా సర్వస్వం నీకంకితం. ఈ క్షణాన నీవు కావాలంటే ఈ అందాల్ని నీకర్పిస్తాను" అనాలనిపించింది.

మంచం నుండి దిగి ఎదురుగా వున్న కుర్చీ దగ్గర నిలబడ్డాను. "నాకు ఇష్టం లేదు. ఒక్కసారి ముద్దులో మాధుర్యం రుచి చూస్తే నీకే తెలుస్తుంది. అంటే... అడుగుతున్నా" నేను తప్పు చేయలేదు. నా ఫ్రెండ్స్ చేయమన్నారు— అని చెప్పే పిల్లవాడు గుర్తొచ్చాడు నాకు.

ఇప్పటి కయినా మించిందిలేదు. నన్ను వచ్చి పట్టుకుంటే అడ్డు చెప్పేది ఎవరు, ఇంట్లో ఎవరూ లేరు కూడా. పప్పు సుద్దమాదిరి కూచోకపోతే ఎన్నిసార్లు ఒంటరిగా కలిసే ఛాన్స్ వచ్చిందో. ఊరికే మాట్లాడుతూ వుంటాడు. కానీ నా గూర్చి పట్టించుకోడు. మాటిమాటికీ పైట జారుతుంటే, నే సర్దుకుంటే చూస్తూ వుంటాడే గానీ, "మాటిమాటికీ జారిపోతూ నీ ఎత్తుల్ని దాయలేని ఆ పైటను తీసివేసి, బిగువైన నా కౌగిలిలో కప్పేయనా" అని చమత్కారంగా అనొచ్చుగా. అలా అన్నా— వచ్చి కౌగిలించుకున్నా— అడిగే వాడు ఎవరు?

"ఏమంటావు'? ఇస్తావా!" అడిగాడు— నా కళ్ళలోకి చూస్తూ. ఎందుకో గానీ నాకు అలా అడుగుతుంటే సిగ్గు ముంచుకొచ్చింది. ఆ సిగ్గులోనే ఎప్పుడు తల ఊపానో... లేచి దగ్గరకు వస్తున్నాడు. అక్కడ వుండాలనిపించలేదు నాకు. పారిపోబోయాను. వేగంగా వచ్చి 'వేలు' పట్టుకున్నాడు. ఒళ్ళంతా 'విద్యుత్' ప్రవహించినట్లయి కంపించింది. 'హార్ట్‌బీట్' పెరిగింది. నిలబడిపోయాను.

వేలుని వదిలి భుజాలని పట్టుకున్నాడు. నా కళ్ళు నేలని చూస్తున్నాయి. నను

జరగబోయేది ఎలా వుంటుందో అని ఆత్రుత పడుతోంది. ఆ ఆత్రుతతో కూడిన సిగ్గుతో తల ఇంకా వాలి పోతోంది.

"ఇన్ని రోజులుగా నాలో ఏమీ చూడడే అనుకునే దాన్ని. ఇపుడు నాలో ఏం చూస్తున్నాడో" అనుకున్నాను. ఇద్దరి శరీరాలు దగ్గరిగా వచ్చాయి ఎపుడో. అంత దగ్గరగా రావడం ఇదే మొదటి సారేమో. "ఏంది! ఇంత సేపు" ఆత్రుత పడుతోంది నా మనసు ముద్దుకై. ఇన్ని రోజులూ లేనిది, అంతెందుకు — కొద్ది క్షణాల క్రితం ఊరుకొని వున్నది.

భుజం మీంచి చేతులు తీసి వాలి పోతున్న నా తలని రెండు అరచేతుల మధ్య ఇముడ్చి పైకి ఎత్తాడు. ఎందుకో నా కళ్ళు అతని వైపు చూశాయి— అంత సిగ్గులోనూ. "నా తలకి కాస్త ఎత్తులో, నా కళ్ళలోకే చూస్తున్న కళ్ళు కన్పించాయి."

అదురుతున్న నా పెదవులను చూస్తున్నాడు. ఇంకా ఎంత సేపో. ఆ రెండు చల్లని అరచేతుల మధ్య వున్నా, నా శరీరం అంతా వెచ్చగా మారుతోంది.

ముద్దు పెట్టుకోబోతున్నట్లు, తల క్రిందికి ... దగ్గరగా వంచాడు. నా కళ్ళు వాటంతటవే మూసుకున్నాయి. మొదట నా క్రింది పెదవిని తాకాడు సున్నితంగా. "వళ్ళంతా జల్లుంది". నాలికతో రాశాడు అక్కడ. నా ఒంట్లో చిన్నగా కదలిక... క్రింది పెదవి మీంచి మీదికి, రెండు పెదవుల మధ్యకి వచ్చాయి.... ఇపుడు నాల్గు పెదవులు మల్లయోధుల్లా కలబడ్డాయి. సినిమాల్లో చూసి — ఎలా పెట్టుకుంటారో, ఏముంటుందని పెదవుల్లో? అనుకునేదాన్ని. ఇపుడు తెలిసింది ఏముంటుందో అందులో.

"మిగిలిపోయిన అమృతాన్ని మానవులకి ఇద్దాం అంటే వద్దన్న దేవతలపై కోపంతో, మానవులపై ప్రేమతో అమృతాన్ని ఈయక పోయినా, అంత కంటే రుచి అయిన దాన్ని ఇస్తాను అని, దాన్ని మానవుల పెదవులపై పోశాడేమో. అందుకే ఈ పెదవులకి అంత తరిగిపోని తీయదనం."

ఎపుడు జరిగిందో గానీ, పాదాలపై వున్న నేను, కాలి ముని వేళ్ళపైకి వచ్చాను. నా పెదవులు అతని పెదవులతో సమానమైన ఎత్తుకి వచ్చాయి. నా చేతులు ఎపుడో అతని వీపు వెనగ్గా వెళ్ళాయి. అతనిని హృదయానికి దగ్గరగా అదుముతున్నాయి. అతని చేతులు కూడా ఎపుడో నా నడుము ఒంపులో చేరిపోయాయి. అంతకు ముందు చీరకట్టు క్రిందుగా ఎత్తుగా, ఒత్తుగా అతని నడుము క్రింది భాగం తగులుతున్నది. ఇపుడు నా నడుముకు క్రిందుగా వెచ్చగా ఒరుసుకుంటోంది. "నా ఎత్తులు" భారతదేశానికి హిమాలయాలు ఎంత అందాన్ని ఇస్తాయో, పేరు తెస్తున్నాయో— అంతే విధంగా గుర్తింపును నా శరీరానికి కల్గిస్తున్న— నా ఎత్తులు అతని విశాలమైన ఎదకి తగిలి నలిగిపోతున్నా పట్టించుకోలేకపోయాను. అంతకంటే ఇంకా ఒత్తుగా తగలాలి అని అన్పిస్తోంది, తీయగా బాధకల్గుతోంది.

మైకంలో నా వేలి గోళ్ళతో గట్టిగా వీపుపై వత్తుతున్నాను. దానికి పోటీగా అతను తన చేతులతో నా నడుమును నలుపుతున్నాడు. ఈ రెంటికీ ప్రతి చర్యగా మా ఇద్దరి పెదవులూ పోటీపడి నలుగుతున్నాయి.

అలా కొద్ది క్షణాలున్న మేము, అతను ఊపిరి తీసుకోవడానికి పెదవులు విడదీస్తే.. అరమోడ్పులైన నా కనులు తెరచుకున్నాయి. మునివేళ్ళపైన వున్న నేను, పాదాల మీదికి వచ్చాను. ఇద్దరం దూరం అయాము.. కొద్దిగా.

"ఎలా వుంది?" అడిగాడు. ఏమని చెప్పను. అద్భుతంగా వుంది అననా, ఇంకేం అనను. మనసు ఇంకోసారి కోరుతోంది అననా, ఈ పొద్దు ఈ తొలి ముద్దే మలి ముద్దు అవుతుందా? అని బాధపడుతోంది అననా.

"థాంక్స్ జీవితంలో మరచిపోలేని విధంగా నా తొలిముద్దుని తీర్చిదిద్దావు" అన్నాడు. మట్లాడ్డాన్కి నా శరీరం ఇంకా ఆ మూడ్‌లోంచి బైటికి రాలేదు.

ఇంకోసారి దగ్గరగా తీసుకుని ముద్దుపెట్టుకుని వెళ్ళొస్తా అని కదిలాడు. "ఎందుకో నాకింకోసారి కావాలన్పిస్తోంది... ఆ ముద్దు"— అందుకే వెళ్తున్న అతని చేయి పట్టుకున్నా అప్రయత్నంగా. అందుకో మన్నట్లుగా తలని అతనికి దగ్గరగా తెచ్చాను.

"సౌజన్యా! ఇదే ఆవేశంలో మనం ఏమయినా చేయొచ్చు. అందుకే నేను త్వరగా వెళ్తున్నా. ఇన్ని రోజులూ ముద్దు వరకూ ప్రొసీడ్ కాని మనం, ఈ రోజు అయాము. ఇదే స్పీడులో తొందరపడితే బాగుండదు. అందుకే వెళ్తున్నా—" అంటూ వెళ్ళి పోయాడు.

"Thanks for you, lovely kiss" అని మనసులోనే చెప్పుకుని, అతను కను మరుగయ్యే వరకూ బయటే వుండి, నా తొలి ముద్దుని తలచుకుంటూ లోపలికి వచ్చాను.

